ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 14.10.2024 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత్ ను ప్రపంచ వేదికపై విలక్షణంగా నిలిపేది కళాత్మక సృజనే అని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేశ్ వర్మ అన్నారు.
2. రాష్ట్రంలో దేవాలయాలకు రక్షణ కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు.
3. రాష్ట్ర మంత్రి కొండా సురేఖపై బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు దాఖలు చేసిన పరువు నష్టం దావాపై నాంపల్లి ప్రత్యేక కోర్టు ఈ రోజు విచారణ జరుపుతోంది.
4. తెలంగాణ గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షల హాల్ టికెట్లు నేటి నుంచి అందుబాటులో ఉంటాయని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తెలిపింది.

-------------------------------

**FDDI**

వికసిత భారత్ సాకారం కావటంలో సృజనాత్మకత, ఔత్సాహిక పారిశ్రామిక తత్వం (ఎంటర్ ప్రెన్యుయర్ షిప్) కీలకమని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. హైదరాబాద్ లో ఈరోజు ఫుట్ వేర్ డిజైన్, డెవెలప్ మెంట్ సంస్థ (FDDI) నాలుగో స్నాతకోత్సవంలో ప్రసంగిస్తూ,వేగంగా మారుతున్న పాదరక్షల ఉత్పత్తి రం గంలో సృజనాత్మకత,వ్యాపార దక్షత కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు.ఫుట్ వేర్ రం

గం లోని వివిధ కోర్సులలో పట్టాలు తీసుకున్న వారంతా వికసిత భారత్ లో పాలు పంచుకోవాలని సూచించారు.ఉత్తీర్ణత సాధించిన వారిలో మహిళలు ఎఎఎక్కువగా ఉండటాన్ని ప్రస్తావిస్తూ, ఇది మహిళా సాధికారతకు అద్దం పడుతుందని గవర్నర్ అన్నారు.అంతకు ముందు రాష్ట్ర పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్ మాట్లాడుతూ,మేక్ ఇన్ ఇండియా లాంటి పలు ప్రభుత్వ చర్యల వల్ల తోలు పరిశ్రమ ధ్రుష్టి చైనా నుంచి భారత్ కు మారుతోందని చెప్పారు.వరంగల్ దగ్గర మెగా లెదర్ పార్క్ మంజూరు చేయాలని కేంద్రాన్ని కోరినట్లు చెప్పారు.

**MSL**

-------------------------

**విద్వేషాలు- కఠిన చర్యలు:**

మత విద్వేషాలను ప్రేరేపించే వారి పట్ల రాష్ట్ర ప్రభుత్వం,పోలీసులు కఠినంగా వ్యవహరించాలని, BJP, BRS విజ్ఞప్తి చేసాయి. సికింద్రాబాద్ మోండా మార్కెట్ డివిజన్లో ఒక వర్గానికి చెందిన ప్రార్ధనా ప్రదేశం వద్ద ఈ తెల్లవారు జామున దుండగులు విధ్వంసానికి పాల్పడడంతో, BJP రాష్ట్ర అద్యక్షులు, కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి BRS పార్టీ సీనియర్ నాయకులు, మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆ ప్రాంతాన్ని వేరువేరుగా సందర్శించారు. అనంతరం విలేకరులతో కిషన్ రెడ్డి మాట్లాడుతూ,ప్రార్ధనా ప్రదేశంలో విధ్వంసానికి పాల్పడటం ఒక వర్గం మనోభావాలను దెబ్బతీయడమేననిఅన్నారు.దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండు చేసారు.

**MSL**

-------------------

**కొండా సురేఖ-కేటీఆర్ కేసు**

అటవి శాఖ మంత్రి కొండా సురేఖపై బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు దాఖలు చేసిన పరువు నష్టం దావాపై నాంపల్లి ప్రత్యేక కోర్టు ఈరోజు విచారణ చేపట్టనుంది. తన పేరు ప్రతిష్టలకు భంగం కలిగించేలా మంత్రి కొండా సురేఖ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టులో తారక రామారావు పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఎలాంటి ఆధారాలు లేకుండా కేవలం రాజకీయ లబ్ధి కోసం నిరాధారమైన ఆరోపణలు చేశారని పిటిషన్ లో పేర్కొన్నారు. బీఎన్ఎస్ సెక్షన్ 356 కింద క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోర్టును కోరారు.

**DESK**

------------------

**మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే రేవూరి మధ్య వివాదం**

వరంగల్ జిల్లాలో అటవి శాఖ మంత్రి కొండా సురేఖ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి వర్గీయుల మధ్య నిన్న వివాదం జరిగింది. దసరా సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలలో ఎమ్మెల్యే ఫోటో పెట్టలేదని,ధర్మారం గ్రామంలో రేవూరి ఫ్లెక్సీలను చించి వేశారని రేవూరి వర్గీయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో రేవూరి ప్రకాష్ రెడ్డి వర్గీయులకు కొండా సురేఖ వర్గీయులకు మధ్య ఘర్షణ జరిగింది.

**(పీటీసీ,వరంగల్)**

---------------------------

**గీసుకొండ - ఘటనపై కొండా సురేఖ**

కాంగ్రెస్ కార్యకర్తలు, తమ అనుచరులను అణచివేయాలని చూస్తే ఊరుకోబోమని చెబుతామని రాష్ట్ర అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హెచ్చరించారు. నిన్న రాత్రి గీసుకొండ పోలీస్ స్టేషన్ కు తానువెళ్లడాన్ని ఉద్దేశించి కొందరు వ్యక్తులు చేస్తున్న దుష్ప్రచారాన్ని కొండా సురేఖ ఖండించారు.తన అనుచరులను గీసుకొండ పోలీస్ స్టేషన్ లో నిర్బంధించారని,తెలిసి అక్కడికి వెళ్లానని ఇందులో తప్పేముందో చెప్పాలని ప్రశ్నించారు.

**(పీటీసీ, వరంగల్)**

----------------------------

**కేటీఆర్–కాంగ్రెస్ హామీలు**

ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలంటూ పోరు బాట పట్టిన ఆదిలాబాద్ జిల్లా ముఖరా కే గ్రామస్థులకు బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు మద్దతు తెలిపారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి 300 రోజులైనా హామీలు అమలు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ పాలనపై ప్రజలు నిరసనలకు సిద్ధమతున్నారని సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా చెప్పారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల మేరకు ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలంటూ ముఖరా కే గ్రామానికి చెందిన ప్రజలు నిరసన వ్యక్తంచేశారు.

DESK

-------------------------

**జగిత్యాల జిల్లా–డీఆర్ఓ**

జగిత్యాల అటవీ శాఖ కార్యాలయంలో ఆ శాఖ అధికారులు క్రమశిక్షణ రాహిత్యంగా వ్యవహారించారన్న ఆరోపణనల నేపథ్యంలో జగిత్యాల అటవీ శాఖ డీఆర్ఓ అరుణ్ కుమార్ ను సస్పెండ్ చేస్తూ బాసర జోన్ CCFC శరవణన్ ఉత్తర్వ్యులు జారీ చేశారు. అటవీ శాఖ కార్యాలయంలో అరుణ్ కుమార్ మద్యం సేవించడం తో పాటు వణ్యప్రాణుల మాంసంతో విందు చేసుకున్నారన్న విమర్శలు వచ్చాయి. విచారణ జరిపి భాద్యుడైనా డీఆర్ఓ అరుణ్ కుమార్ పై చర్యలు తీసుకున్నారు.

(**పీటీసీ, జగిత్యాల**)

--------------------------

**ఇంటర్ రీ ఓపెన్**

దసరా పండుగ సెలవులు ముగియడంతో రాష్ట్రంలోని జూనియర్ కళాశాలలు ఈ రోజు తిరిగి ప్రారంభం అయ్యాయి. పాఠశాలలు రేపు పున: ప్రారంభం అవుతాయి. మరోవైపు దసరా పండగ ముగించుకొని ప్రయాణికులు స్వస్థలాల నుంచి హైదరాబాద్ కు తిరిగి వస్తున్న ఈ క్రమంలో నగర చుట్టు పక్కల్లోని పలు జాతీయ రహదారుల పై రద్దీ నెలకొంది.

**DESK**

-------------------

**గ్రూప్-1 హాల్ టికెట్లు**

ఈనెల 21 నుంచి 27వ తేదీ వరకు జరిగే తెలంగాణ గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షల హాల్ టికెట్లు నేటి నుంచి అందుబాటులో వచ్చాయి. అభ్యర్థులు tspsc.gov.in వెబ్ సైట్ లో తమ వివరాలు నమోదు చేసి హాల్ టికెట్లను డౌన్ లోడ్ చేసుకోవచ్చని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తెలిపింది. మొత్తం 31 వేల 382 మంది అభ్యర్థులు మెయిన్స్ పరీక్షలకు హాజరుకానున్నారు.

**DESK**

---------------------------

**జనగామ-ఆహ్వానం**

కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 16 నుంచి 21వరకు న్యూఢిల్లీలో జరిగేఅంతర్జాతీయ నృత్యోత్సవ పానెల్ ప్రజెంటర్ గా జనగామ జిల్లా లింగాల గణపురం మండలం లోని మాణిక్యపురం గ్రామానికి చెందిన ప్రఖ్యాత ఒగ్గు కళాకారుడు డాక్టర్ ఉస్తాద్ ఒగ్గు రవి ఎంపికయ్యారు.ఒగ్గు రవికి అరుదైన గౌరవం దక్కడం పట్ల జిల్లాలోని ఒగ్గు కళాకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**(పిటిసి, జనగామ జిల్లా)**

--------------------------

**సిరిసిల్ల-క్రీడలు**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి స్కూల్ గేమ్ ఫెడరేషన్ అండర్14బాలుర విభాగంలో క్రికెట్ ఎంపిక పోటీల్లో ప్రతిభ కనబర్చిన రాజ

న్న సిరిసిల్ల జిల్లా విద్యార్థి ఎం.శైలేష్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు సిరిసిల్ల అకాడమీ కోచ్ సాయితేజ తెలిపారు. ఈరోజు నుంచి ఈ నెల 17వరకు జోగులాంబ గద్వాల్లో జరిగే రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలలో తెలంగాణ రాష్ట్ర జట్టులో శైలేష్ ఆడ నున్నట్లు పేర్కొన్నారు.

**(పీటీసీ, సిరిసిల్ల)**

--------------------

**మంచిర్యాల –ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు**

మంచిర్యాల పట్టణ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు తెలిపారు. పట్టణంలోని మార్కెట్ రోడ్డులో ఈ రోజుఆయన పర్యటించారు. త్వరలోనే మార్కెట్ రోడ్డును వెడల్పు చేయడంతో పాటు అక్రమ నిర్మాణాలను మున్సిపల్ సిబ్బంది తొలగిస్తారని తెలిపారు. రోడ్డు వెడల్పు చేసిన తర్వాత ఫుట్ పాత్ నిర్మిస్తామమని చెప్పారు.

(**పిటిసి, మంచిర్యాల జిల్లా**)

-------------------

**ఫ్లాగ్ డే-సిరిసిల్ల**

పోలీసు అమరవీరులను స్మరించుకునేందుకు ప్రతీ ఏటా అక్టోబర్ 21నిర్వహించే పోలీస్ 'ఫ్లాగ్ డే'సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా లో ప్రతిభా పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు.పోలీసు శాఖకు సంబంధించిన ఫోటోగ్రఫీ, 3 నిమిషాల నిడివి గల లఘు చిత్రం తీసి ఈ నెల 20 లోగా జిల్లా

పోలీసు కార్యాలయంలో అందచేయాలన్నారు.వివరాలకు 87126 56431 నంబర్ లలో సంప్రదించాలన్నారు.

**(పిటిసి, రాజన్న సిరిసిల్ల)**

----------------------

**సిరిసిల్ల-ప్రమాదం**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం బొల్లారం వద్ద బైక్ అదుపు తప్పి చెట్టుకు ఢీకొని ఇద్దరు యువకులు మృతిచెందారు. వేములవాడ రూరల్ మండలంలోని హన్మాజిపేట గ్రామానికి చెందిన దిలీప్,అనిల్ ఈ ప్రమాదం లో అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఇద్దరూ హైదరాబాద్ లో ప్రైవేట్ ఉద్యోగం చేస్తుండగా, దసరా పండుగ కోసం స్వగ్రామానికి వచ్చారు.

**(పీటీసీ, సిరిసిల్ల)**

----------------------------

**సిరిసిల్ల-మద్యం అమ్మకాలు**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో దసరా పండుగ సందర్భంగా 5.14 కోట్ల రూపాయల మద్యం విక్రయాలు సాగినట్లు ఎక్సైజ్ అధికారులు పేర్కొన్నారు. గత ఏడాది దసరాకు 4.82 కోట్ల రూపాయల మద్యం విక్రయాలు జరగగా.. ఈసారి 32 లక్షల రూపాయాల మద్యం అదనపు విక్రయం జరిగినట్టు అధికారులు తెలిపారు.

**(పిటిసి,రాజన్న సిరిసిల్ల జిల్లా)**

-------------------

**జగిత్యాల-ఫుట్ సేఫ్టీ**

జగిత్యాల పట్టణంలోని పలు హోటల్లలో జిల్లా ఆహారభద్రత  అధికారులు తనిఖీలు నిర్వహించారు.  ఇడ్లిలో   జెర్రీ  కనిపించిందన్న  ఫిర్యాదు  రావడంతో  తహసీల్ చౌరస్తా సమీపంలోనిగణేష్ భవన్ ఉడిపి హోటల్ లో జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి అనూష  తనిఖీ చేసారు.పలు చెడిపోయిన వస్తువులను వంటల్లో వాడుతున్నట్లు గుర్తించి  హోటల్ ను సీజ్ చేశారు.

**(పీటీసీ మహదేవ్)**

-----------------------------